ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 41
సంచిక : 167
పేజీలు : 3
ఆదివారం, మార్చి 08, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## సీతారాముల కళ్యాణం
# ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్

**టీ మీడియా ,మార్చి 7 ,భద్రాచలం :** హిందూ సంప్రదాయంలో ముఖ్యమైన పండగలలో ఒకటైన శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం లో జరిగే కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడుతాయి. ఈ ఏడాది ఈ ఉత్సవాలు మార్చి 19 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారాముల వారి వార్షిక కల్యాణం ఈ సంవత్సరం మార్చి 27న నిర్వహించనున్నారు.భద్రాద్రి సీతారాముల కళ్యాణం.. ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్ లింక్ ఇదే, తలంబ్రాలు కూడా ఇంటికే.హిందూ ప్రధాన పండగలలో ఒకటైన శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ సంవత్సరం ఈ ఉత్సవాలు మార్చి 19 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ వెల్లడించింది. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారాముల వార్షిక కల్యాణం ఈ సంవత్సరం మార్చి 27న జరుగుతుంది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేకంగా సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఈ సెక్టార్ టికెట్లను భక్తులు భద్రాచలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ హ్ట్ట్ప్శ్://ఎష్ట్రునతీఖనతీఁవఎజూశ్రీవ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ/ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.వెబ్‌సైట్‌లోకి వెళ్లిన తర్వాత హోమ్ పేజీలో కనిపించే "శ్రీరామనవమి టికెట్" లింక్‌పై క్లిక్ చేసి, అందులో ఉన్న కల్యాణం సెక్టార్ లేదా పట్టాభిషేకం సెక్టార్ ఎంపిక చేసుకుని నిర్ణయించిన ఫీజు చెల్లించి టికెట్ బుక్ చేసుకోవచ్చు.




## 'కట్టబోడు'పై

-అధికారుల అండతోనే అక్రమ దందా?

- చంపేస్తామని బెదిరింపులు





# మట్టి మాఫియా

**టీ మీడియా ,మార్చి 7, కొణిజర్ల/ రఘునాథపాలెం**: కొణిజర్ల,రఘునాథపాలెం మండలాల సరిహద్దుల్లోని తనికెళ్ళ, చింతగుర్తి, తుమ్మలపల్లి గ్రామ శివార్లలో గల 'కట్టబోడు' ప్రాంతం ఇప్పుడు మట్టి దొంగలకు కాసుల కురిపించే గనిగా మారింది. పేద రైతులకు కేటాయించిన అసైన్డ్ భూములను అడ్డం పెట్టుకుని, నిబంధనలకు పాతర వేస్తూ రోజుకు వందలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తూ డబ్బులు గడిస్తున్నారు.

**సరిహద్దుల చాటున భారీ స్కామ్**

తనికెళ్ళ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 248 పట్టా భూమిని ఆనుకుని ఉన్న రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామ సర్వే నంబర్ 189, కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామ సర్వే నంబర్ 186 భూములపై మాఫియా కన్ను పడింది. ఇవి పేద రైతుల అసైన్డ్ భూములు కావడంతో, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జెసిబిలతో గుట్టలను పిండి చేస్తున్నారు. సుమారు 50 ట్రాక్టర్లతో నిరంతరాయంగా తవ్వకాలు జరుపుతూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.

**ఏం చేసుకుంటారో చేసుకోండి**

తమ భూముల్లో మట్టి తవ్వొద్దని ప్రాధేయపడిన రైతులపై మాఫియా దారులు దౌర్జన్యానికి దిగుతున్నారు.మా వెనుక పెద్ద రాజకీయ నాయకులు ఉన్నారు.. మీరు ఏం చేసుకున్నా మాకు ఏమీకాదు అంటూ బహిరంగంగానే రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కష్టపడి సాగు చేసుకుంటున్న భూములు తవ్వకాలతో గోతులుగా మారుతుంటే, దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**మామూళ్ల మత్తులో ఉన్నారా?**

ఈ అక్రమ తవ్వకాలపై బాధితులు పోలీస్ స్టేషన్లు, మైనింగ్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. కళ్ళముందే వందలాది ట్రాక్టర్లు మట్టి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక భారీగా మామూళ్లు అందుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, అధికారులే స్వయంగా మాఫియాకు సహకరిస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలి**

పేద రైతుల భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అక్రమ మట్టి రవాణాను వెంటనే అరికట్టి, రైతులను బెదిరిస్తున్న మాఫియా ముఠాపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అక్రమ దందాను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మైనింగ్, పోలీసు అధికారులపై విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.
న్యాయం జరగకపోతే ప్రాణాలు వదులుతాం తప్పమా భూములను వదులుకోం అని తనికెళ్ళ, చింతగుర్తి రైతులు ఆవేదనతో హెచ్చరిస్తున్నారు.

# ఆపరేషన్ "వజ్ర ప్రహార్"



**మీడియా ,మార్చి7,చింతూరు:**రాష్ట్ర డి జి పి.హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఐ జి పి.ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో పోలవరం జిల్లా ఇంచార్జి ఎస్పి అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్, చింతూరు ఇంచార్జి సీఐ కన్నప రాజు, ఎస్సై పేరూరి రమేష్ ఈగల్ టీం , స్టేషన్ సిబ్బంది,ఎ యన్ యస్ సిబ్బంది సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా, చింతూరు ఎస్టి కాలనీ, మెడికల్ కాలనీ,లో శనివారం మెగా కార్డన్ , సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి.ఈ మెగా ఆపరేషన్ను చింతూరు ఎ ఎస్పి బొడ్డు హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్ ఈగల్ టీమ్ లు కలిసి గుర్తించిన హాట్స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జిలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్లో భాగంగా మొత్తం 20 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు ,నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు, అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.
ఈ ఆపరేషన్లో భాగంగా,120 మంది వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైజ్ ద్వారా చెక్ చేసి పాత నేరాల గురించి వెరిఫై చేశారు. వారి యొక్క వాహనాలను తనిఖీ చేశారు. డ్రోన్ ద్వారా అనుమానాస్పద ప్రదేశాలను ఏరియల్: సర్వే చేశారు.సరైన పత్రాలు లేని 11 వాహనాలను గుర్తించారు.రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు,





## పారిశుధ్య పనులలో సర్పంచ్‌లు

## గ్రామాలలో ముమ్మరంగా పనుల గుర్తింపు

**టీ మీడియా,మార్చి07,సింగరేణి(కారేపల్లి) :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శనివారం సింగరేణి మండలంలోని సర్పంచ్ పారిశుధ్య కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పలుగు పారా పట్టిన సర్పంచ్ లు ఆధర్శంగా నిలిచారు. భాగ్యనగర్‌తండా, సింగరేణి గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు బానోత్ హిరాలాల్, మేదరి వీరప్రతాఫ్(టోనీ)లు వీధులను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు ఎంపీడీవో శ్రీనివాసరావు సైతం జతకలిశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిని ప్రజలే నిర్ధేశించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో తమ గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు గుర్తించి సాధించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు అనిల్‌కుమార్, నెహ్రు, ఉపసర్పంచ్ బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.




## వెలుగుమట్ల భూములపై కేసు నమోదు

**టీ మీడియా ,మార్చి 7, కొణిజర్ల :**వెలుగుమట్ల ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుండి 40 వేల రూపాయలు వసూలు చేసిన ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు కొనిజర్ల ఎస్సై జీ సూరజ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండలం, పెద్దమునగాల గ్రామానికి చెందిన పరికిపల్లి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు
2021 నవంబర్ నుండి 2023 వరకు ఏన్కూర్ కి చెందిన పొన్నబోయిన బేబీ, (గ్రామ దీపిక) కల్తీ రామచంద్రయ్య యు సి సి ఆర్ ఐ (ఎమ్మెల్ )జిల్లా కార్యదర్శి, తాళ్లూరు కృష్ణ, కొప్పెర వెంకన్నల తో మాగ్రామం వచ్చి మాతో ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలీ మండలంలోని వెలుగుమట్ల రెవెన్యూలో సర్వే నెంబర్ 147, 148, 149, లలో సుమారు 62 ఎకరాల భూదాన్ భూమి ఉన్నదని దానిని ప్రభుత్వం ప్లాట్లు చేసి పేదలకు ఇచ్చుటకు మాకు అప్పగించినారని మోసగించి. ప్రస్తుతం కొత్త కలెక్టరేట్ ఆఫీసు దగ్గరలో ఉన్న మట్టి గుట్ట వద్ద ఇళ్ల ప్లాట్లు ఉన్నాయని, యు సి సి ఆర్ ఐ(ఎమ్మెల్) సంస్థలో మీ పేర్లు నమోదు చేసుకొని మీరు డబ్బులు కడితే మీకు 100 గజాల స్థలము మీకు జిల్లా కలెక్టర్ ద్వారా వాటికి పట్టాలిస్తారని నమ్మ పలికిరూ . పెద్దమునగాల గ్రామానికి చెందిన తలారి రామకృష్ణ, పిట్టల శ్రీను వారు కూడా నిజమే అని నమ్మి అదే గ్రామానికి చెందిన సుమారు 30 మంది పైగా రూ.40.000/-లు చొప్పున కొంతమంది నగదురు పైన వర్క్ కొంతమంది ఫోన్ పే ద్వారా చెల్లించారు. డబ్బులు చెల్లించిన వారందరినీ వెలుగుమట్ల స్థలం వద్దకు తీసుకుని ఇదే స్థలమని చెప్పినారు. ఇలా డబ్బులు కట్టిన వారితో పాటు మరో కొంతమందిని కొణిజర్ల మండల చుట్టుపక్కల గ్రామాలు అయిన చిన్నమునగాల, కొణిజర్ల, గోపవరం గ్రామాల వారు కూడా డబ్బులు కట్టినారు తెలిపారు. అక్కడికి పోయి వారు చూపించిన స్థలంలో రేకుల షెడ్లు వేసుకొని పట్టాల కొరకు ఎదురు చూస్తున్నాము, కాని మాకు ఇంతవరకు స్థలం ఇవ్వలేదు మేము కట్టిన డబ్బులు తీసుకున్న వారిని ఎన్ని సార్లు అడిగిన సమాధానం దాటవేస్తూ, భూతులు తిడుతూ మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారని భాదితులు ఫిర్యాదు పేర్కున్నారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తునట్లు తెలిపారు.

## పాఠశాల ప్రహరి పనులు ప్రారంభించిన సర్పంచ్



**టీ మీడియా,మార్చి07,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లిలోని భరత్‌నగర్ కాలనీలోని సింగరేణి ప్రాథమిక పాఠశాలకు మంజూరైన ప్రహరీ పనులను సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) శనివారం ప్రారంభించారు. పాఠశాల ప్రహరి గోడకు స్థానికులు ఉపాధ్యాయులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు విన్నవించటంతో స్పందించిన ఎమ్మెల్యే డీఎంఎఫ్‌టీ నిధుల నుండి కాంపౌండ్ వాల్ కు రూ.5లక్షలు మంజూరు చేయటం జరిగింది. అట్టి నిధులతో పనులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి నెహ్రు, హెచ్ఎం జాకీర్‌బాబా, గ్రామపెద్దలు తలారి దేవప్రకాశ్, మైప నర్సింహా, జిలకర వెంకటాద్రి, బోగిళ్ల వెంకటేశ్వర్లు, బొందల వెంటేశ్వర్లు, గొడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మొదటి విడత పూర్తి కావాలి

### -జిల్లా కలెక్టర్

**టీ మీడియా ,మార్చి 7, కొణిజర్ల :**జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత నిర్మాణ పనులను ఈ మార్చి నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఇల్లు మంజూరై, పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న లబ్ధిదారులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇల్లు మంజూరైనా పనులు మొదలుపెట్టని వారిని తక్షణమే గుర్తించి, వారి మంజూరును రద్దు చేయాలి. ఆ ఖాళీలను వేచి ఉన్న ఇతర అర్హులైన పేదలకు కేటాయించి, వారికి కొత్తగా అవకాశం కల్పించాలి అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందాల్సిన నిధులు ఎప్పటికప్పుడు విడుదలయ్యేలా చూడాలని, నిర్మాణ దశల వారీగా ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎలాంటి జాప్యం సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఏప్రిల్ నుండి రెండో విడత ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, మొదటి విడత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని లబ్ధిదారున్ని కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు , డి ఈ శ్రీరామ్ రెడ్డి, ఎంపీడీవో వర్ష,ఎమ్మార్వో అరుణ,ఎం పీ ఓ ఉపేంద్రయ్య, ఏఈ ఉమామహేశ్వర , కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నారాయణరావు, సర్పంచ్ నాగేశ్వరావు, ఆర్ ఐ, పంచాయతీ కార్యదర్శి రేఖ, జి పి ఓ , తదితరులు పాల్గొన్నారు.

**బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్**

టీ మీడియా ,మార్చి 7 ,కామేపల్లి:కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్తి లింగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని



కోరుకుంటున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడదు అని, వారి కొడుకులకు, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రుకి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రమాదేవి గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు సత్తి లింగయ్య, సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం ఉబ్బని రాములు చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ, బాస్, శివుడు,గుగులోతు కిషన్ కానబోయిన బిక్షం బాధావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, ఓరుగంటి యుగంధర్ ఒట్టే బాబు ఒట్టే కోటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు

### -ప్రభుత్వ పాఠశాలలే ముద్దు




**టి మీడియా ,మార్చి 7 , పాల్వంచ :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయటంలో భాగంగా గత రెండు రోజులుగా ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదానంతో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మన ఊరి బడిలోనే చదువుకుందామని నినాదాలు చేస్తూ ఎర్రగుంట ,జగ్గు తండ గ్రామంలలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ప్రదర్శన నిర్వహించారు.ప్రభుత్వ బడి ప్రాధాన్యతను వివరిస్తూ ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన సాంకేతిక బోధనోపకరణాలైన ఐఎఫ్పీ టీవీలు, డిజిటల్ టీవీలు , మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత దుస్తులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల వారు క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడంతో వారిని దీటుగా ఎదుర్కొని ప్రభుత్వ బడి బలోపేతానికి చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వరరావు(ఐఎ) ,సుధారాణి , లచ్చిరాం సార్,శోభ మేడం గారు,కామేష్ సార్,వెంకన్న సార్,నరేష్ సార్, శిల్పిషా మేడం, స్వర్ణలత మేడం మరియు కవిత మేడం పాల్గొన్నారు.

## .సీతారాముల కళ్యాణం

**భక్తుల కోసం**

సుమారు 2 లక్షల చిన్న లడ్డూలు, 400 గ్రాముల మహా లడ్డూలు (రూ.100) -- 3 వేలకుపైగా సిద్ధం చేస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం దేవస్థానానికి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఈ సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ, ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు కూడా నడపనున్నాయి.

**రాలేని భక్తులకు ప్రత్యేక అవకాశం**

భద్రాచలానికి ప్రత్యక్షంగా రాలేని భక్తుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారు అదే వెబ్‌సైట్ ద్వారా రూ.5,000 లేదా రూ.1,116 టికెట్లు బుక్ చేసి, తమ గోత్రనామాలతో సీతారాముల కల్యాణం నిర్వహించుకునే అవకాశం ఉంది. అలాగే ఈ ఉత్సవాల టికెట్లు మార్చి 15 నుంచి క్రింది కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంటాయి:భద్రాచలం రామాలయం ప్రధాన కౌంటర్
తానీషా కల్యాణ మండపంగోదావరి బ్రిడ్జి వద్ద దేవస్థానం విచారణ విభాగం
భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం.

**ఇంటికే తలంబ్రాలు -- ఆర్టీసీ సేవలు**

భద్రాచలం సీతారాముల కల్యాణంలో ఉపయోగించే తలంబ్రాలకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. ఈ తలంబ్రాలను పొందాలనుకునే భక్తుల కోసం టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి.
భక్తులు రూ.151 చెల్లించి తలంబ్రాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే వాటిని ఇంటికే పంపించే సదుపాయం కల్పించారు. లింక్ ఇదే..
ష్ట్రజూం:7/స్త్రంతీclogistics.co.in/TSRTC/
లేదా సమీపంలోని టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో కూడా బుకింగ్ చేసుకోవచ్చు.
సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 040-69440069, 040-23450033

**ఇతర ముఖ్య కార్యక్రమాలు**

మార్చి 28న శ్రీరాముడి పట్టాభిషేకం నిర్వహించనున్నారు.సంప్రదాయం ప్రకారం కొత్తగా బాధ్యతలు చేపట్టిన గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ఈ వేడుకలకు ఆహ్వానించనున్నారు. గత ఏడాది సుమారు 4 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు విక్రయించగా, ఈ సంవత్సరం 5 లక్షలకు పైగా తయారు చేయాలని అధికారులు నిర్ణయించారు.



## ఇందిరమ్మ మొదటి విడత పూర్తి కావాలి

### -ఖమ్మం జిల్లా కలెక్టర్

**టీ మీడియా ,మార్చి 7 ,కొణిజర్ల :**జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత నిర్మాణ పనులను ఈ మార్చి నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఇల్లు మంజూరై, పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న లబ్ధిదారులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇల్లు మంజూరైనా పనులు మొదలుపెట్టని తక్షణమే గుర్తించి, మంజూరును రద్దు చేయాలి. ఆ ఖాళీలను వేచి ఉన్న ఇతర అర్హులైన పేదలకు కేటాయించి, కొత్తగా అవకాశం కల్పించాలి అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందాల్సిన నిధులు ఎప్పటికప్పుడు విడుదలయ్యేలా చూడాలని, నిర్మాణ దశల వారీగా ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎలాంటి జాప్యం సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఏప్రిల్ నుండి రెండో విడత ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, మొదటి విడత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని లబ్ధిదారున్ని కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు , డి ఈ శ్రీరామ్ రెడ్డి, ఎంపీడీవో వర్ష,ఎమ్మార్వో అరుణ,ఎం పీ ఓ ఉపేంద్రయ్య, ఏఈ ఉమామహేశ్వర , కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్నారాయణరావు, సర్పంచ్ నాగేశ్వరావు, ఆర్ ఐ, పంచాయతీ కార్యదర్శి రేఖ, జి పి ఓ , తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ “వజ్ర ప్రహార్”

సిబ్బంది, ప్రజలతో కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ’ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ‘ఆపరేషన్ వజ్రప్రహార్” కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని చింతూరు పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఏఎస్ఐ లు మల్లికార్జున్, దొర, హెడ్ కానిస్టేబుళ్లు, పాల్గొన్నారు.

